ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:05.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ నగర పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రుష్ణారావు అధికారులను ఆదేశించారు.

2. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు.

3. రాష్ట్రంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

4. ఉపాధి హామీ కూలీల సంఖ్యను తొమ్మిది లక్షల నుండి పదిహేను లక్షలకు పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు.

**ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ నగర పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రుష్ణారావు అధికారులను ఆదేశించారు. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి హైదరాబాద్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, మరికొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. ఈ నేపథ్యంలో రామకృష్ణా రావు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు డైరెక్టర్ జనరల్, సంబంధిత పోలీస్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, ట్రాన్స్ పోర్ట్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో సాయంత్రం జరిగే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్రమంత్రులు పాల్గొంటారు. ఈ సమీక్ష సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, డైరెక్టర్ జనరల్ లు మహేష్ భగవత్, చారుసిన్హా, పలు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు.

**ఎంఎస్ఎం**

**భట్టి విక్రమార్క**

గడ్డితో బయో గ్యాస్ ఉత్పత్తి చేస్తూ ఆదాయం సంపాదించ వచ్చనే ఆలోచన ఇక్కడ నుంచే మొదలవడం అభినందనీయమని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీ రావుపేట మండకేంద్రంలోని పంతులు గారి తోటలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బీ గీతే తో కలిసి

'బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్' కంప్రెసెడ్ బయో గ్యాస్ ప్లాంట్ కు భూమిపూజ చేశారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి 33/11 KV సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన. చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ...

బైట్ ... భట్టి

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలన్నారు.

బైట్ ... శ్రీధర్ బాబు

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**పొంగులేటి**

రాష్ట్రంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు సురేఖ, సీతక్క లతో కలిసి పొంగులేటి పాల్గొన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**బైట్ ... పొంగులేటి**

పిటిసి, వరంగల్

**సీతక్క**

ఉపాధి హామీ పనుల్లో రోజువారీ కూలీల సంఖ్యను ప్రస్తుతమున్న తొమ్మిది లక్షల నుండి పదిహేను లక్షలకు పెంచాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సీఈఓలు, డీఆర్డీఓలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ వింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, పదిహేనవ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, సెర్ప్ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

మే నెలలో కేంద్రం మంజూరు చేసిన పనిదినాల లక్ష్యాన్ని పూర్తిగా సాధించాలని, జనగామ, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, ఖమ్మం జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**డెస్క్**

**దామోదర్ రాజనర్సింహ**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పరిధి లోని దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. 10 మంది దివ్యాంగులకు స్కూటీ లను, 286 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను మంత్రి పంపిణీ చేశారు.

పిటిసి, సంగారెడ్డి

**నిలిపివేత**

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల షెడ్యూల్ పై గతంలో జారీ చేసిన సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి సెక్రటరీ తెలిపారు. కొన్ని సంస్కరణలు ప్రతిపాదించబడటం వల్ల, నిన్న జారీ చేసిన సర్క్యులర్ అమలును నిలిపివేసినట్లు పేర్కొన్నారు. సవరించిన సూచనలు త్వరలో జారీ చేయనున్నట్లు తెలంగాణలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లకు తెలియజేశారు.

**డెస్క్**

**రఘునందస్ రావు**

ఖమ్మం జిల్లాలో రాబోయే రోజులో బీజెపి అభ్యర్థులను అన్ని ఎన్నికల్లో గెలిపించాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మంలో పర్యటించిన ఆయన, ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే భారీ బహిరంగ

సభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పెయింటింగ్ వేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...

**బైట్ ... రఘునందస్ రావు**

పిటిసి, ఖమ్మం

**యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 334 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్వాడి సిబ్బంది తమ కేంద్రాలకు సంబంధించిన సమస్యలను నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలియజేయాలని సూచిస్తూ, జూన్ నెల నుంచి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

పిటిసి, మహబూబ్ నగర్

**షబ్బీర్ అలీ**

అగ్రి ప్రమాద బాధితులు తమ వ్యాపారాలను తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డు పాత బస్టాండ్ వద్ద ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన దుకాణాలను పరిశీలించి, జీవనాధారాన్ని కోల్పోయిన చిరు వ్యాపారులను పరామర్శించి ఓదార్పునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీకు జరిగిన ఆర్థిక నష్టం మాత్రమే కాదని, భావోద్వేగంగా కూడా ఎంతో బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.

పిటిసి, కామారెడ్డి

**పెద్దపల్లి**

రైతులు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పాల్గొన్నారు.

పిటిసి, పెద్దపల్లి

**జనగామ**

రైతుల భవిష్యత్తుకు ఆయిల్ పామ్ పంట సాగు భరోసా ఇస్తుందని అయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘువ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేటలో ఈరోజు రైతు మహా సదస్సు నిర్వహించారు. ఈ  సదస్సుకు ముఖ్య ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... “ఆయిల్ పామ్ సాగు రైతుకు 30 ఏళ్ల భరోసా” ఇస్తుందన్నారు.

**పిటిసి, జనగామ**

**శిక్షణ**

మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు డైరెక్టర్ తెలియజేశారు. రాష్ట్రానికి చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ మైనారిటీ సమాజాలకు చెందిన వంద మంది అభ్యర్థులకు ఈ శిక్షణ ఇస్తారు. దరఖాస్తు ప్రక్రియ ఎల్లుండి నుండి ప్రారంభమై ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుంది. స్క్రీనింగ్ పరీక్ష జూన్ 14వ తేదీ ఆదివారం నిర్వహిస్తారు.

**డెస్క్**

**స్టీఫెన్ రవీంద్ర...**

రబీ ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ పెంచాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లా, చిట్యాల నార్కట్ పల్లి మండలాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు, టార్పాలిన్లు, తదితర వివరాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ... ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

**పిటిసి,** నల్గొండ

**TGHRC ఆదేశాలు:**

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాల్లో అధిక ఫీజులు, సగం ఫీజు ముందుగానే వసూలు చేయడం వంటి అంశాలపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం తీవ్రంగా స్పందించింది. ఇటువంటి చర్యలు అనుచితమైనవి, ఏకపక్షమైనవి మాత్రమే కాకుండా విద్యను వాణిజ్యపరంగా మలచరాదనే స్థిరపరచిన న్యాయ సూత్రాలకు విరుద్ధమని సంఘం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం విద్య హక్కు ప్రాథమిక హక్కు కాగా, దానిని లాభాపేక్షతో నిర్వహించరాదని సంఘం గుర్తు చేసింది. బోడుప్పల్ లోని ఒక విద్యా సంస్థలో నిబంధనలను అతిక్రమిస్తున్న వ్యవహారంపై హెచ్ఆర్సీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాధికారికి తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిర్ణీత గడువులోగా తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

ప్రెస్ నోట్

**మెదక్**

మానసిక వికలాంగుల పిల్లల సంరక్షణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ లోని బేతాని మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రాన్ని సీతా దయాకర్ రెడ్డి తో పాటు కమిషన్ సభ్యులు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కేంద్రంలో ఉన్నవారికి అవసరమైన చికిత్సలు అందించాలని, పనితీరును తరచూ సంక్షేమ శాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు.

పిటిసి, మెదక్